మొజాయిక్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
05-09-2025,శుక్రవారం

## ఢిల్లీలో ప్రధాని మోదీ తో మంత్రి నారా లోకేశ్ సమావేశం



**విజయవాడ,సెప్టెంబర్05:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్, నేడు న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు ప్రాధాన్య అంశాలపై చర్చ జరిగింది.పెట్టుబడుల ప్రోత్సాహానికి కేంద్రం సహకారం కోరిన లోకేశ్ సమావేశం సందర్భంగా,రాష్ట్రంలో భారీగా పెట్టుబడులను ఆకర్షించేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందించాలని లోకేశ్ ప్రధానిని అభ్యర్థించారు. ప్రత్యేకంగా ఐటీ,ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పరిశ్రమల స్థాపనకు కేంద్రం మద్దతు అవసరమని ఆయన కోరారు.సెమీకండక్టర్ యూనిట్‌కు కృతజ్ఞతలు ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌కు మంజూరైన సెమీకండక్టర్ యూనిట్ కోసం ప్రధానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ యూనిట్ ద్వారా రాష్ట్రానికి కీలక పెట్టుబడులు వచ్చే అవకాశముందని మంత్రి లోకేశ్ అభిప్రాయపడ్డారు.విద్యా రంగంలో సంస్కరణలపై చర్చ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విద్యా రంగ సంస్కరణలు కూడా ఈ భేటీలో ప్రస్తావించబడ్డాయి.ఉన్నత విద్యను మరింత మానదండిగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం మార్గనిర్దేశం చేయాలని లోకేశ్ ప్రధానికి విజ్ఞప్తి చేశారు. >>2

# డాక్టర్ సర్వేపల్లి ఆదర్శ గురువు

.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు చెప్పగానే విద్య, ఆచార్యం, గురుత్వం గుర్తుకొస్తాయి.

.సర్వేపల్లి రాధాకృష్ణన్ మొత్తం 27సార్లు నోబెల్ బహుమతికి నామినేట్ అయ్యారు.

.నోబెల్ బహుమతికి నోచుకోని వైనం

.భారత్‌కు ఆయనే తొలి ఉప రాష్ట్రపతి.




**న్యూఢిల్లీ,సెప్టెంబర్05:**డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు చెప్పగానే విద్య, ఆచార్యం,గురుత్వం గుర్తుకొస్తాయి.ఆయన జీవితం మొత్తం ఉపాధ్యాయ వృత్తి,విద్యార్థుల పట్ల ఉన్న మమకారం,జ్ఞానం పంచే తపనతో నిండిపోయింది. ఆయన కేవలం భారతదేశానికే కాదు ప్రపంచ విద్యా వేత్తలకు కూడా స్ఫూర్తిదాయకుడు.1888 సెప్టెంబర్ 5న మద్రాసు సమీపంలోని తిరుత్తణిలో జన్మించిన రాధాకృష్ణన్,తెలుగు వాతావరణంలో పెరిగి పెద్దయ్యారు. ఆయన పుట్టిన రోజైన సెప్టెంబర్ 5న ఏటా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నాం.నాలుగు దశాబ్దాల పాటు ఆయన ఉపాధ్యా వృత్తిలో ఉండి విద్యార్థుల మధ్యనే గడిపారు.ఆయన తండ్రి సర్వేపల్లి వీరస్వామి తహసీల్దార్‌గా పని చేసేవారు.తల్లి సీతమ్మ గృహిణి.సాధారణ మధ్యతరగతి కుటుంబంలో పుట్టినా,జ్ఞానం పట్ల ఉన్న ఆరాటం ఆయనను గొప్ప పండితునిగా నిలిపింది.చిన్నతనంలోనే తిరుత్తణి, తిరుపతిలో పాఠశాల విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆయన, తత్వశాస్త్రం వైపు ఆకర్షితులయ్యారు. ఆ తర్వాత మద్రాసు క్రిస్టియన్ కాలేజీ లో తత్వశాస్త్రం చదివి, విశేష ప్రతిభ కనబర్చారు.ఆయన అధిరోహించిన శిఖరాలు ఆయన జీవితంలోని అసాధారణ కోణాలను ప్రాథమిక విద్యను తిరుత్తణిలో పూర్తి చేసిన రాధాకృష్ణన్.. తిరుపతి,నెల్లూరులో తదనంతర విద్యాభ్యాసం సాగించారు.మద్రాసు క్రిస్టియన్ కాలేజీ నుంచి ఎంఏ పట్టా పొందారు.1906లో తన 16వ ఏట సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు శివకామేశ్వరితో వివాహం జరిగింది.వీరికి ఐదుగురు కుమార్తెలు,ఒక కుమారుడు.ఆయన సతీమణి 1956లో తన 51వ ఏట మరణించారు.రాధాకృష్ణన్ బాల్యం నుంచే అసాధారణమైన తెలివితేటలు కనబరిచేవారు.ఆయన తెలివితేటలకు ఉపాధ్యాయులు ముగ్ధులయ్యేవారు.విద్యార్థికి,ఉపాధ్యాయుడికీ మధ్య సంబంధం ఎలా ఉండాలోవిడమరిచి చెప్పారు ఆచార్య రాధాకృష్ణన్. అధ్యాపకుడిగా,వైస్ ఛాన్సలర్‌గా,దౌత్యవేత్తగా>>2



## ఈరోజు బంగారం, వెండి ధరలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్05:** డాలర్ బలహీనత,అమెరికా ఫెడ్ వడ్డీ రేటు కోతపై ఆశలతో బంగారం ధరలు పెరుగుతున్నాయి.శ్రీ అక్టోబర్ ఫ్యూచర్స్ 1,06,670 వద్ద ట్రేడవుతున్నాయి.అమెరికా ఫెడ్25 బేసిస్ పాయింట్ల రేటుకోత చేయనున్న దన్నఅంచనాలు,కార్మికమార్కెట్‌సాఫ్ట్నెస్,జియో పొలిటికల్ అనిశ్చితి కారణంగా సేఫ్‌హావెన్ ఆస్తులపై డిమాండ్ పెరుగుతోందని నిపుణులు పేర్కొంటున్నారు.సెప్టెంబర్ 5వ తేదీ శుక్రవారం ఉదయం దేశీయ ఫ్యూచర్స్ మార్కెట్లో బంగారం ధరలు పెరిగాయి.శ్రీ గోల్డ్ అక్టోబర్ ఫ్యూచర్స్ 0.24 పెరిగి ప్రతి 10 గ్రాములకు1,06,670 వద్ద ట్రేడవగా,శ్రీ సిల్వర్ డిసెంబర్ ఫ్యూచర్స్ 0.47పెరిగి కిలోకు 1,24,500 వద్ద ట్రేడయ్యాయి.డాలర్ ఇండెక్స్ 0.30పడిపోవడంతో విదేశీకరెన్సీల్లో బంగారం చవకబారింది.దీంతో డిమాండ్ పెరిగింది.అమెరికా ఫెడ్ సెప్టెంబర్ 17న వడ్డీ రేట్లు 25 బేసిస్ పాయింట్లు >>2

## మహిళతో ఐఏఎస్ అధికారి వివాహేతర బంధం



**విజయవాడ,సెప్టెంబర్05:**ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిపై తీవ్ర ఆరోపణలు వెలువడ్డాయి. హైదరాబాద్‌లోతనతో సన్నిహిత సంబంధం ఉన్న ఒకమహిళ మరణం వెనుక ఆయన హస్తం ఉందని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది.తన అధికార పలుకుబడిని ఉపయోగించి ఈ విషయాన్ని బయటపడకుండా అడ్డుకున్నారని సమాచారం. ఏపీ క్యాడర్‌కు చెందిన ఈ అధికారి గతంలో ఒక ముఖ్యమంత్రి కార్యాలయంలో,అలాగే వైఎస్ జగన్ పాలనలో ఒక ముఖ్యమైన శాఖకు అధిపతిగా పనిచేశారు.ఈక్రమంలోనే హైదరాబాద్‌కు చెందిన ఆ మహిళతో ఆయనకు పరిచయం ఏర్పడి,అదివివాహేతర సంబంధానికి దారితీసిందని సమాచారం.ఆయన తరచూహైదరాబాద్‌లో గడుపుతూ,తన కుటుంబాన్ని నిరక్ష్యం చేశారని కూడా చెబుతున్నారు.ఇటీవల ఆ అధికారి అనారోగ్యంతో బాధపడుతున్నప్పుడు,ఆ మహిళ వేరొకరితో సన్నిహితంగా ఉందని అనుమానించారు.ఇదే వారి మధ్య గొడవకు కారణమైంది. గత శుక్రవారం వారిద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి, ఘర్షణకు దారితీసింది.కోపం ఆపుకోలేక ఆ అధికారి ఆమెను బలంగా కొట్టగా, ఆమె తల గోడకు తగిలి ప్రాణాలు కోల్పోయినట్టు >>2

## మహిళలకు రూ.1600 విలువైన ఇందిరమ్మ చీరలు ఇవ్వనున్న ప్రభుత్వం



**హైదరాబాద్,సెప్టెంబర్05:**దసరా పండుగ సందర్భంగా తెలంగాణలో ప్రతి ఆడబిడ్డకు పండుగ ఆనందాన్ని పంచేందుకు రేవంత్ సర్కార్ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. దసరా,బతుకమ్మ వేడుకలు రాష్ట్రంలో అత్యంత పెద్ద పండుగలుగా జరుపుకుంటారు. బతుకమ్మ సందర్భంగా కొత్త చీర కట్టుకోవాలని ప్రతి మహిళ కోరుకుంటుంది. అయితే ఆర్థిక పరిస్థితుల కారణంగా ప్రతి ఒక్కరూ కొత్త బట్టలు కొనలేరు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది.ఇప్పటికే ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద ప్రతి మహిళకు రెండుచీరలు అందించనున్నారు. ఒక్కొక్కటి రూ.800 విలువ చేసే ఈ చీరలు కలిపి రూ.1600 రూపాయల కానుకగా ఇవ్వబోతున్నారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో చీరలు పంపిణీ చేసినప్పటికీ అవి నాసిరకంగా ఉండటం వల్ల విమర్శలు వచ్చాయి.చాలా మంది ఆ చీరలను ఉపయోగించలేకపోయారు.ఆ తప్పిదాలను పునరావృతం చేయకుండా ఈసారి కాంగ్రెసు ప్రభుత్వం నాణ్యమైన చీరలు అందించేందుకు చర్యలు తీసుకుంది. >>2

## శ్రీశైలం నుంచి భారీగా నీరు లీకేజి

**విజయవాడ,సెప్టెంబర్05:**శ్రీశైలం ప్రాజెక్టు కు చెందిన 3,10నంబరు గేట్లులీక్ కావడంతో దిగువకు వృధాగా నీరు పోతున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్వహణలో ఉన్న శ్రీశైలం డ్యాము వర్షాకాలం ఆరంభంలో మరమ్మతులు చేశారు. గేట్లకు లక్షల రూపాయలు వ్యయంచేసి రబ్బరు సీళ్ళు బిగించారు. రెండునెలలుకూడా కాకముందే లీకేజి అరికట్టాల్సిన రబ్బరు సీళ్ళు విఫలమైనాయి.ఇంజనీర్ల పర్యవేక్షణ లేకవడంతో తూతూమంత్రంగా ఆపరేషన్ అండ్ మేంటనెన్స్ పనులు చేయడంతో ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగమైంది. శ్రీశైలం డ్యామ్ ఉనికి ప్రమాదంగా లీకేజి మారింది.ఈ సంవత్సరం శ్రీశైలంజలాశయం త్వరగా నిండింది.కానీ ఆనీటిని నిలుపుకోలేని పరిస్థితి నెలకొంది. శ్రీశైల జలాశయానికి జూరాల నుంచి ఈ ఏడాది జూన్ 1నుంచి,సుంకేసుల నుంచి జులై 5 నుంచి వరద ప్రవాహం ప్రారంభమైంది. బుధవారం నాటికి 1133.57 టీఎంసీల వరద నీరు వచ్చి చేరింది.43 రోజుల పాటు శ్రీశైల జలాశయం గేట్లు ఎత్తారు.వరద తగ్గడంతో గేట్లు మూసివేశారు.ప్రస్తుతం జలాశయంలో 883.20 అడుగులు, నీటినిల్వ 205.6627 టీఎంసీలుగా నమోదైంది. ఎగువ నుంచి( జూరాల,సుంకేసుల) 1,73,883 క్యూసెక్కుల వరద వస్తోంది.విద్యుదుత్పత్తి చేస్తూ 66,568 క్యూసెక్కులను నాగార్జునసాగర్కు విడుదల చేస్తున్నారు.



## ఈ రూట్లలో ట్రాఫిక్ ఆంక్షలు



**హైదరాబాద్,సెప్టెంబర్05:** రేపు (సెప్టెంబర్6) నగరంలో గణేష్ నిమజ్జన వేడుకలు ఘనంగా జరగనున్న నేపథ్యంలో,హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులుభారీ భద్రతా ఏర్పాట్లుచేశారు.ఉదయం 6 గంటల నుంచి తదుపరి రోజు ఉదయం 6 గంటల వరకు, నగరంలోని కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. ఖైరతాబాద్ మహా గణపతికి ప్రత్యేక రూట్ మ్యాప్ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసినఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జనం కోసం ప్రత్యేక రూట్ మ్యాప్‌ను అధికారులు సిద్ధం చేశారు. ట్రాఫిక్ అనుసంధానాన్ని సులభతరం చేయడం కోసం 5 ప్రధాన ట్రాఫిక్ డైవర్షన్ జంక్షన్లు మరియు 5 పార్కింగ్ స్థలాలను ప్రభుత్వం అందుబాటులో ఉంచింది.ట్రాఫిక్ డైవర్షన్ జంక్షన్లు ఇవే: రాజీవ్ గాంధీ విగ్రహం,రాజ్‌దూత్ మార్గం మింట్ కాంపౌండ్ ఎంట్రన్స్ నెక్లెస్ రోటరీ,ఖైరతాబాద్ పోస్టాఫీస్ సర్కిల్,పార్కింగ్‌కి కేటాయించిన ప్రదేశాలు:అంబేద్కర్ విగ్రహం వద్ద,ఎన్టీఆర్ గార్డెన్స్,ఐమ్యాక్స్ థియేటర్ ఎదురు,సరస్వతి విద్యామందిర్,రేస్ కోర్స్ రోడ్ వద్ద ప్రత్యేక స్థలం రూట్ మ్యాప్‌ను ఫాలో అవ్వండి–ట్రాఫిక్ పోలీసులు సూచన నిమజ్జన ర్యాలీల కోసం రెడ్ మార్క్ లైన్ పరిధిలో వాహనాలకు ప్రవేశం ఉండదు.బ్లూ డాటెడ్ లైన్ ప్రత్యామ్నాయ మార్గాన్ని సూచిస్తుంది,ఇక బ్లూ సర్కిల్స్ ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్లను సూచిస్తాయి.ఖైరతాబాద్ పరిసర ప్రాంతాల నుంచి ప్రయాణించే వారు ఈ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ముగ్గురు చిన్నారుల మిస్సింగ్ మిస్టరీ



**హైదరాబాద్,సెప్టెంబర్05:**నాగర్‌కర్నూలు జిల్లాలో విషాదకర ఘటన వెలుగులోకి వచ్చింది. కుటుంబ తగాదాలు ముగ్గురి చిన్నారుల ప్రాణాలను బలిగొన్నాయి. కన్న తండ్రే కర్కశంగా పిల్లలను హతమార్చి, చివరికి తాను ప్రాణాలు తీసుకున్నాడు. ఈ దారుణం స్థానికంగా కలకలం రేపింది.పోలీసుల వివరాల ప్రకారం గుత్త వెంకటేశ్వర్లు ఆత్మహత్యకు పాల్పడ్డాడు.అతను ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లాకు చెందినవాడు. పన్నెండేళ్ల క్రితం తన మేన మరదలైన దీపికను వివాహం చేసుకున్నాడు. దంపతులకు ముగ్గురు సంతానం ఉంది. పెద్ద కుమార్తె మోక్షిత, రెండో కుమార్తె వర్షిణి, చిన్న కుమారుడు శివధర్మ. గత నెల 30న భార్యతో గొడవ తర్వాత పిల్లలను తీసుకుని ఇంటినుంచి వెళ్లిపోయాడు.తిరిగిరాకపోవడంతో భార్యపోలీసులకు ఫిర్యాదుచేసింది.సీసీటీవీ ఆధారంగా అనుమానాలు పోలీసులు సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. వెంకటేశ్వర్లు శ్రీశైలం మీదుగా నాగర్‌కర్నూలు దిశగా వెళ్ళాడు.మొదట ముగ్గురు పిల్లలతో ప్రయాణించాడు.అయితే ఒక్కో దశలో పిల్లల సంఖ్య తగ్గుతూ వచ్చింది.చారకొండ మండలానికి చేరేసరికి అతడి వద్ద పెద్ద కుమార్తె మాత్రమే ఉంది.ఆ తర్వాత కల్వకుర్తి పట్టణానికి ఒంటరిగా చేరాడు.దీంతో పోలీసులు తీవ్ర అనుమానంవ్యక్తం చేశారు.పోలీసులు గాలింపు కొనసాగించారు. ఈ క్రమంలో వెంకటేశ్వర్లు మృతదేహంకనుగొన్నారు. నాగర్‌కర్నూలు జిల్లావెల్దండ మండలం పెద్దాపూర్ లో అతడు ఆత్మహత్య చేసుకున్నాడు.పురుగుల మందు సేవించి ప్రాణాలు తీసుకున్నట్టు నిర్ధారించారు.దీంతో పిల్లల కోసం గాలింపు ముమ్మరం చేశారు.పిల్లల మృతదేహాలు కాలిపోయిన స్థితిలో గురువారం ఉదయం పోలీసులు >>2

## వైసీపీ పై క్రిమినల్ చర్యలు



**విజయవాడ,సెప్టెంబర్05:**ఆంధ్రప్రదేశ్‌హోంమంత్రి వంగలపూడి అనిత,ప్రభుత్వంపై వైసీపీ చేస్తున్న ఆరోపణలపై ఘాటుగా స్పందించారు.సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్న వైసీపీ నేతలను ఆమె తీవ్రంగా ఎద్దేవా చేశారు.ఎలాంటి ఆధారాలు లేకుండాదుష్ప్రచారం చేయడం రాజకీయ నైతికతకు విరుద్ధమని పేర్కొన్నారు.వైసీపీపై అనిత ఆరోపణలు అనిత మాట్లాడుతూ–ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన వైసీపీ ఇప్పుడు ప్రభుత్వంపై బురద జల్లడమే పనిగా పెట్టుకుందని ఆరోపించారు.నిజాయితీగా ప్రజల కోసం పని చేసే ప్రభుత్వంపై అబద్ధపు కథనాలను సృష్టించి ప్రచారంచేయడం ప్రజాస్వామ్యంలో సహించరాని చర్య'అని ఆమె విమర్శించారు.సవాల్ విసిరిన హోంమంత్రి వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలకు సంబంధించి ఏవైనా ఆధారాలు ఉంటే వాటిని బహిరంగంగా బయట పెట్టాలని అనితసవాల్ విసిరారు.ఆధారాలు ఉంటే చూపించండి,లేకపోతే మీరే చెప్పిన అబద్ధాలకు చట్టపరమైన పరిణామాలు తప్పవు" అని ఆమె హెచ్చరించారు.తప్పుడు ఆరోపణలు నిరూపించలేని పక్షంలో క్రిమినల్,సివిల్‌చర్యలను తప్పక ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. సోషల్ మీడియా దుష్ప్రచారంపై హెచ్చరిక సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం,కల్పిత కథనాలు,అసత్య ప్రచారంవాక్ స్వాతంత్రం కింద రక్షించబడవని అనిత అన్నారు. వాక్ స్వాతంత్రం అంటే వాస్తవాలపై చర్చించడమే కానీ >>2

## భారీ వర్షాలతో పంజాబ్ అస్తవ్యస్థం



**చండీగఢ్,సెప్టెంబర్05:** దేశంలో గతకొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పలు రాష్ట్రాలు అతలాకుతలం అవుతున్నాయి. జమ్మూకాశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, గోవా,రెండు తెలుగు రాష్ట్రాలు, ముంబయి, పంజాబ్‌లలో కుండపోత వర్షాల వల్ల వరదలు ముంచెత్తుతున్నాయి. ఎంతో మంది ప్రజల ప్రాణాలు కోల్పోయారు. మరెందరో కూడు, గూడుకు దూరమై నిరాశ్రయులయ్యారు.భారీ వర్షాలతో నదులు, చెరువులు, గుంటలు నీటితో నిండిపోయాయి. లక్షలాది ఎకరాలు నీటిలో మునిగిపోయాయి. పలు గ్రామాలు నీటమునిగాయి. దీంతో ప్రభుత్వం ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నది.వరదలతో 43 మంది మృతి పంజాబ్ రాష్ట్రం దశాబ్దాలలో అత్యంత వరద విపత్తును ఎదుర్కొంటోంది. ఊహించని ప్రకృతి విపత్తు ఎంతోమందిని బలిగొంది. ఇప్పటివరకు కురిసిన భారీ వర్షాలకు 43మంది మరణించారు. 1.71 లక్షల హెక్టార్లలో విస్తరించి ఉన్న పంటలు పూర్తిగా నీటిలో మునిగిపోయాయి.23 జిల్లాల్లోని 1902 గ్రామాలు పూర్తిగా నీట మునిగాయి. ఇప్పటి వరకు ఈ భారీ వరదలకు 3,84,205 మంది ప్రజలు ప్రభావితం కాగా.మరో 20.972 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.ఇక నిన్నటి నుంచి కురుస్తున్న వర్షాలకు మరో ఆరుగురు మరణించారు. దీంతో ఇప్పటివరకు అధిక వర్షాలు,వరదల వల్ల మొత్తం 43మంది మరణించారు.కొండచరియలు విరిగి పడిపలువురు మృతి ఉత్తరాఖండ్,ఉత్తరకాశీ,హిమాచల్‌ప్రదేశ్ లలో భారీవర్షాలకు కొండచరియలు విరిగిపడి పలువురు మరణించారు. అనేకులు గాయపడ్డారు.వర్షాలతో క్లౌడ్ బరస్ట్ లతో కూడా అనేకులు గల్లంతు అయ్యారు.పలు గ్రామాల్లోని ప్రజలు మృత్యువాత పడ్డారు.పంజాబ్ రాష్ట్రం ఎన్నడూ లేనంతగా అధిక వర్షాలతో,వరద నీటితో మునిగి పోయింది. దీంతో ఆరాష్ట్రం ప్రజల జీవనం అస్తవ్యస్థంగా మారింది. ప్రజలు నిత్యావసర వస్తువుల కోసం ఇబ్బందులు పడుతున్నారు.

# డాక్టర్ సర్వేపల్లి ఆదర్శ గురువు

>>ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా ఆయన సేవలు నిరుపమానం, అనితరసాధ్యం.ఆయన అధిరోహించిన శిఖరాలు ఆయన జీవితంలోని అసాధారణ కోణాలను మనకు వెల్లడి చేస్తాయి.విదేశీ పండితుల ప్రశంసలు అందుకుంది.సర్వేపల్లి 21 ఏళ్ల వయస్సులోనే మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో అధ్యాపకుడిగా పనిచేశారు. తత్వశాస్త్రంలో ఆయన ప్రతిభను గుర్తించిన మైసూరు విశ్వవిద్యాలయం ఆయన్ని ప్రొఫెసర్‌గా ఆహ్వానించింది. ఆయన ఉపన్యాసాలు విద్యార్థులనెంతో ఆకట్టుకునేవి.సర్వేపల్లి ప్రతిభ గుర్తించిన డాక్టర్ అశుతోష్ ముఖర్జీ, రవీంద్రనాథ టాగూర్.. కలకత్తా విశ్వవిద్యాలయ ఆచార్య పదవి చేపట్టమని ఆయణ్ని కోరారు. వారి ఆహ్వానం మేరకు ఆయన అక్కడికి వెళ్లారు. అక్కడే ఆయన కీర్తి దశదిశలా వ్యాపించింది.కలకత్తా విశ్వవిద్యాలయంలో ఆచార్యుడిగా ఉన్న సమయంలో సర్వేపల్లి భారతీయ తత్వశాస్త్రం అనే గ్రంథం రాశారు. ఆ గ్రంథం విదేశీ పండితుల ప్రశంసలు అందుకుంది. మీరు ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ తీసుకుని ఉంటే మీకు ఇంకా మరింత గొప్ప పేరు వచ్చేది అని ఒక మిత్రుడు అనగా.. సర్వేపల్లి నేను ఆక్స్‌ఫర్డ్ వెళ్తే.. అధ్యాపకుడిగా మాత్రమే వెళ్తా. విద్యార్థిగా మాత్రం కాదు అన్నారట. సర్వేపల్లి దేశభక్తి, స్వదేశీ విద్యాలయాలపట్ల గౌరవం, ఆత్మాభిమానానికి ఈ ఘటనను మచ్చుతునకగా పేర్కొంటారు.కేంద్ర ప్రభుత్వం డాక్టర్ రాధాకృష్ణన్ ఆ తర్వాత ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం ఆహ్వానం మేరకు సర్వేపల్లి ప్రాచ్య తత్వశాస్త్రంపై ఉపన్యాసాలిచ్చేందుకు అక్కడికి వెళ్లారు. ఇంగ్లండ్, ఫ్రాన్స్, అమెరికా లాంటి విదేశాల్లో ఉపన్యాసాలు ఇచ్చి మాతృదేశ కీర్తిని పెంచిన ఘనత కూడా ఆయనదే.1931లో డా.సి.ఆర్.రెడ్డి తర్వాత రాధాకృష్ణన్ ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్‌గా పనిచేశారు.1931లోనే రాధాకృష్ణన్ లీగ్ ఆఫ్ నేషన్స్ ఇంటలెక్చ్యువల్ కోఆపరేషన్ కమిట్మీ సభ్యులుగా ఎన్నికయ్యారు.1936లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ప్రాచ్యమతాల గౌరవాధ్యాపకులుగా పనిచేశారు.1946లో సర్వేపల్లి భారత రాజ్యాంగ పరిషత్ సభ్యులుగా కీలక పాత్ర పోషించారు. 1947 ఆగస్టు 14,15 తేదీ మధ్య రాత్రి స్వాతంత్ర్యోదయం సందర్భాన శ్రీ రాధాకృష్ణన్ చేసిన ప్రసంగం భారతీయులను ఎంతో ఉత్తేజపరిచింది.1949లో భారతదేశంలో ఉన్నత విద్యాసంస్కరణలు ప్రవేశపెట్టాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం డాక్టర్ రాధాకృష్ణన్ అధ్యక్షతన ఒక కమిటీని నియమించింది. ప్రధాని నెహ్రూ కోరిక మేరకు డాక్టర్ రాధాకృష్ణన్ 195262 వరకు భారత ఉప రాష్ట్రపతిగా పనిచేశారు. భారత్‌కు ఆయనే తొలి ఉప రాష్ట్రపతి.డాక్టర్ సర్వేపల్లి మద్రాసులోని తన సొంత ఇంటికి ముఖ్యమైన ఉపనిషత్తులు, ఈస్ట్ అండ్ వెస్ట్ సమ్‌రిఫ్లెక్షన్, రికవరీ ఆఫ్ ఫేత్, ఎ సోర్స్ బుక్ ఇన్ ఇండియన్ ఫిలాసఫీ, కాన్సెప్ట్ ఆఫ్ లైఫ్ లాంటి అనేక గొప్ప గ్రంథాలు సర్వేపల్లి రచించారు.1962లో బాబూ రాజేంద్రప్రసాద్ తర్వాత సర్వేపల్లి రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. అసమాన వాగ్ధాటితో, ప్రాచ్యపాశ్చాత్య తత్వశాఆయన ఎన్నో ఉపన్యాసాలు చేశారు. ఆయన ఛలోక్తులు, హాస్యం అందరినీ కట్టి పడేసేవి.ప్రపంచంలోని అనేక విశ్వవిద్యాలయాలు సర్వేపల్లిని గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. 1969లో భారత ప్రభుత్వం భారతరత్నతో సత్కరించింది.1967లో రాష్ట్రపతి పదవీ విరమణ చేసిన తర్వాత డాక్టర్ సర్వేపల్లి మద్రాసులోని తన సొంత ఇంటికి వెళ్లిపోయారు. చివరి రోజుల్లో తాత్విక చింతనలో గడిపారు. 1975 ఏప్రిల్ 17న ఆయన తుదిశ్వాస విడిచారు.నోబెల్ బహుమతికి నామినేట్ అయిన సర్వేపల్లి రాధాకృష్ణన్ మొత్తం 27సార్లు నోబెల్ బహుమతికి నామినేట్ అయ్యారు. 16సార్లు సాహిత్య విభాగంలో, 11సార్లు శాంతి విభాగంలో ఆయన నోబెల్ పురస్కారం కోసం నామినేట్ అయ్యారు. భారత్ నుంచి అత్యధికంగా నోబెల్ బహుమతికి నామినేట్ అయిన వ్యక్తిగా సర్వేపల్లి గుర్తింపు పొందారు. ఆ రోజుల్లో అమెరికా, యూరప్ దేశాలకు చెందిన వారికే ఎక్కువగా నోబెల్ కమిటీ ఎక్కువగా ప్రాధాన్యం ఇచ్చేది. ఈ కారణంగానే సర్వేపల్లికి నోబెల్ బహుమతి దక్కలేదని భావిస్తుంటారు.

# ముగ్గురు చిన్నారుల మిస్సింగ్ మిస్టరీ

>>భయంకర దృశ్యాలు చూశారు. ఉప్పునుంతల మండలంలో ఇద్దరు పిల్లల మృతదేహాలు లభించాయి. వర్షిణి, శివధర్మ మృతదేహాలు పూర్తిగా కాలిపోయిన స్థితిలో ఉన్నాయి. ఆ తర్వాత కల్వకుర్తి మండలంలో మోక్షిత మృతదేహం కూడా కనుగొన్నారు.అది కూడా కాలిపోయిన స్థితిలోనే ఉంది. ఈ దృశ్యం చూసిన వారందరూ కన్నీరు మున్నీరయ్యారు.ప్రాథమిక దర్యాప్తు వివరాలు వెంకటేశ్వర్లు ఒక్కో బిడ్డను వేర్వేరుగా చంపాడని పోలీసులు భావిస్తున్నారు.మొదట పురుగుల మందు తాగించి,తర్వాత పెట్రోల్ పోసి దహనం చేసినట్లు అనుమానం. మూడు ప్రదేశాల్లో మృతదేహాలు లభించడంతో ఈ అనుమానం బలపడింది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ కలహమే ఈ విషాదానికి కారణమని భావిస్తున్నారు. అయితే ఖచ్చితమైన కారణం వెలుగులోకి రావాల్సి ఉంది. ఈ ఘటన స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. గ్రామంలో ఒక్కసారిగా నిశ్శబ్దం అలుముకుంది.

# మహిళతో ఐఏఎస్ అధికారి వివాహేతర బంధం

>>సమాచారం.ఆమెను సమీపంలోని ఆసుపత్రికి తరలించేలోపే మరణించారు. అయితే, మరణానికి అసలు కారణాన్ని దాచిపెట్టి, ఇది ప్రమాదవశాత్తు కింద పడిపోవడం వల్ల సంభవించినట్లు ఆసుపత్రి రికార్డుల్లో నమోదు చేయించినట్లు తెలుస్తోంది. తన పలుకుబడితో ఈ విషయం పోలీసులకు చేరకుండా జాగ్రత్త పడ్డారు. ఈ ఘటన తర్వాత ఏమీ జరగనట్టుగానే ఆ అధికారి విజయవాడకు తిరిగి వచ్చి తన విధుల్లో నిమగ్నమయ్యారు.అయితే,హైదరాబాద్‌లో జరిగిన ఈదారుణం గురించి ఆయన సన్నిహితులకు, కొందరు ఐఏఎస్ వర్గాలకు ఇప్పటికే తెలిసిపోయినట్లు విస్తృతంగా ప్రచారం జరుగుతోంది.

# ఈరోజు బంగారం, వెండి ధరలు

>>తగ్గించే అవకాశం ఉందని అంచనాలు ఉన్నాయి.ఇటీవలి ఉద్యోగాల డేటా ప్రకారం,ప్రైవేట్ పేరోల్స్ అంచనాల కంటే తక్కువగా పెరిగాయి.కొత్త జాబ్‌లెస్ బెనిఫిట్స్ అప్లికేషన్లు ఎక్కువగా నమోదయ్యాయి.ఇది మార్కెట్లలో ఫెడ్ రేటు కోత అంచనాలను మరింత బలపరిచింది.కు చెందిన సీనియర్ రీసెర్చ్ అనలిస్ట్ జిగర్ త్రివేది మాట్లాడుతూ,జియోపొలిటికల్ టెన్షన్స్,ఆర్థిక అనిశ్చితులు,ట్రేడ్ రిస్క్‌లు కారణంగా బంగారంపై డిమాండ్ పెరుగుతోంది" అని తెలిపారు.అదే సమయంలో,నిపుణులు శ్రీగోల్డ్ అక్టోబర్‌ఫ్యూచర్స్ 1,07,000వరకు పెరగవచ్చని,1,06,000వద్ద సపోర్ట్ ఉందని పేర్కొన్నారు.

# వైసీపీ పై క్రిమినల్ చర్యలు

>>అబద్ధాలను వ్యాప్తి చేయడమేమీ కాదు.రాజకీయ ప్రత్యర్థులపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తే అది చట్టవిరుద్ధమే"అని ఆమె తెలిపారు.ప్రభుత్వ వైఖరి స్పష్టం ఉద్దేశపూర్వక తప్పుడు ప్రచారాన్ని సహించేది లేదు. న్యాయమైన రాజకీయ చర్చను మేం ఎల్లప్పుడూ స్వాగతిస్తాం. కానీ అసత్యాలతో ప్రభుత్వాన్ని,ప్రజా ప్రతినిధులను కించపరిచే ప్రయత్నాలను మాత్రం సహించే ప్రసక్తే లేదు. అలాంటి సందర్భాల్లో చట్టం తన దారిలోనే నడుస్తుంది. తప్పు చేసిన వారు శిక్ష తప్పించుకోలేరు" అని అనిత తన పోస్ట్‌లో పేర్కొన్నారు.వైసీపీపై దాడి–రాజకీయ వేడి తాజాగా జరిగిన పరిణామాల దృష్ట్యా అనిత చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రాష్ట్రంలో అధికార పార్టీ, ప్రతిపక్షం మధ్య మాటల యుద్ధం మరింత ముదురుతోంది. ముఖ్యంగా సోషల్ మీడియాలో ప్రభుత్వ వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారాన్ని అరికట్టడానికి ప్రభుత్వం మరింత కఠిన వైఖరి అవలంబించే సూచనలు కనిపిస్తున్నాయి.మొత్తానికి,వైసీపీ చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు చూపాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హోంమంత్రి అనిత ఇచ్చిన హెచ్చరిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ హెచ్చరికతో వైసీపీటిడిపి మధ్య మాటల తూటాలు మరింతగా మార్మోగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# ఢిల్లీలో ప్రధాని మోదీ తో మంత్రి నారా లోకేశ్ సమావేశం

>>గత 15 నెలలుగా రాష్ట్రంలో కొనసాగుతున్న కూటమి పాలన, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై ప్రధానికి సమగ్రమైన వివరణ ఇచ్చినట్లు సమాచారం. కేంద్రం అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు.వికసిత్ భారత్–2047లో ఆంధ్రప్రదేశ్ పాత్ర వికసిత్ భారత్–2047లక్ష్యాన్ని సాధించడంలో ఆంధ్రప్రదేశ్ కూడా ముఖ్యమైన భాగస్వామిగా ఉంటుందని లోకేశ్ హామీ ఇచ్చారు. జీఎస్టీ సంస్కరణల వల్ల దేశ ప్రజలకు లభించిన లాభాలకూ ఆయన ప్రశంసలు గుప్పించారు. లోకేశ్ అడిగిన విజ్ఞప్తులన్నింటిపైనా ప్రధాన మంత్రి మోదీ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలా అండగా ఉంటుందని ప్రధాని భరోసా ఇచ్చారు.యోగాంధ్ర కాఫీ టేబుల్ బుక్ బహుమతి సమావేశం చివర్లో,యోగాంధ్ర అనే పేరుతో రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను మంత్రి లోకేశ్, ప్రధానిని బహుమతిగా అందజేశారు.

# మహిళలకు రూ.1600 విలువైన ఇందిరమ్మ చీరలు ఇవ్వనున్న ప్రభుత్వం

>>రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల చీరలు పంపిణీ చేయడానికి ఇప్పటికే ఏర్పాట్లు జరిగాయి. ఈ చీరల తయారీ ద్వారా 6000 మందికి పైగా చేనేత కార్మికులకు ఉపాధి లభించింది. దీంతో చేనేత రంగం కూడా ప్రోత్సాహం పొందుతోంది. చీరలు ఆకర్షణీయమైన డిజైన్లు, మన్నికైన తయారు చేయబడినందున ఆడవారిలో ఆసక్తి పెరిగింది.సెప్టెంబర్ 22 నుంచి 30 వరకు ఈ పంపిణీ జరగనుంది. ప్రతి జిల్లాలోని అధికారుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సమానంగా పంపిణీ జరుగుతుందని సర్కార్ ప్రకటించింది.పండుగ సందర్భంగా మహిళలు కొత్త చీరలు ధరించి ఆనందంగా జరుపుకోవాలని ప్రభుత్వం ఆశిస్తోంది.ఈ పథకం ద్వారా పేద కుటుంబాల మహిళలకు ఈ పథకం ద్వారా పేద కుటుంబాల మహిళలకు ఆర్థిక భారం తగ్గిపోగా,వారికి పండుగ సంతోషం మరింతగా చేరుతోంది. అదే సమయంలో రాష్ట్ర సాంప్రదాయ బతుకమ్మ వేడుకలకు మరింత రంగు చేర్చే ప్రయత్నం ఇది. రేవంత్ సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయం మహిళలలో ఆనందాన్ని నింపింది.మొత్తంగా,దసరా, బతుకమ్మ పండుగలు తెలంగాణలో ఉత్సాహంగా,వైభవంగా జరగబోతున్నాయి.నాణ్యమైన రెండు చీరలు ప్రభుత్వ బహుమతిగా అందుకోవడానికి ఆడవారు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఈ కార్యక్రమం తెలంగాణ సాంప్రదాయాన్ని కాపాడుతూ మహిళలకు పండుగ సంతోషాన్ని పంచే చక్కటి ప్రయత్నంగా నిలుస్తోంది.

# అశ్వవాహనంపై విహరించిన గణనాథుడు



**కాణిపాకం,సెప్టెంబర్05:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఉభయదేవేరులతో కలసి అశ్వవాహనంపై కాణిపాకం పురవీధుల్లో విహరిస్తూ భక్తులను అలరించారు.ఈ కార్యక్రమానికి బొమ్మసముద్రం, తిరువణంపల్లె, చింతమాకులపల్లె, కారకాంపల్లె,గ్రామాదుల గోను గుంటబలి జవంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు.ఉభయదారులచే ఉదయం స్వామివారికి అష్టోత్తర శతకలశాలతో క్షీరాభిషేకం నిర్వహించారు. అలాగే రాత్రి సిద్దిబుద్ధి సమేత గణనాథుడు సర్వాలంకృతులై అలంకారమండపంలో వేదపండితులు మత్రోచ్చారణ నడుమ అర్చకస్వాముల పూజలందుకున్న అనంత రంరంగు రంగుల విద్యుద్దీపాలు,వివిధ రకాల పుష్పాలతో దేదీప్య మానంగా అశ్వవాహనం పై అలంకరించిన అధిరోహిం చివణిగమంగళవాయిద్యాలు,కోలాటాలు, చెక్కభజనలు వంటి సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనల నడుమ కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు అభయహస్తం అందించారు. అసందర్భంగా భక్తులు నారికేళ కర్పూర హారతులతో మొక్కులను తీర్చుకున్నారు.. కమనీయం వరసిద్దుని కళ్యాణం కాణిపాకం బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి స్వామివారికి తిరుకళ్యాణం కమనీయంగా అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాణిపాకం, తిరువణంపల్లె వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు.ఈమేరకు స్వామివారి తిరుకళ్యాణం నిర్వహించడానికి తల్లిదండ్రులైన శివపార్వతులు పగలు కాణిపాకం పురవీధుల్లో భిక్షాటన చేశారు.ఈసందర్భంగా అలంకృతులైన శివపార్వతులు మణికంఠేశ్వరాలయంలో అర్చకస్వాముల పూజలందుకున్న అనంతరం కాణిపాకం, కాకర్లవారిపల్లె గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ తమ పుత్రుడు వరసిద్దుని తిరుకళ్యాణానికి భిక్షాటన చేశారు. అనంతరం రాత్రి ప్రధాన ఆలయంలోని అలంకార మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసి,దేదీప్యమానంగా అలంకరించిన కళ్యాణ వేదికపై సిద్ధి, బుద్ధి,సమేత గణనాథుని ఉత్సవమూర్తులను వుంచి ఆలయ అర్చకులు వేదపండితుల మంత్రోచ్చరణ నడుమ ఆర్చకులు ప్రత్యేకపూజలు నిర్వహించారు.అలాగే నూతన వధూవరులైన సిద్ధి,బుద్ధి గణనాధులకు పుణ్యాహవాచనం,కంకణధారణ,యజ్ఞోపవీతం గావించి స్వామివారికి పాదపూజ చేశారు.అనంతరం అశేష భక్తజనం నడుమ స్వామివారిచే ఉభయదేవేరులకు మాంగల్యదారణ చేశారు.అనంతరం స్వామి అమ్మవార్లు తలంబ్రాలు పోసుకునే కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగానిర్వహించారు.

# రైల్వే వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి



**గుంతకల్లు,సెప్టెంబర్05:** రైల్వే వినియోగదారుల సమస్యల పరిష్కారానికి దక్షిణ మధ్య రైల్వే అహర్నిషలు కృషి చేస్తుందని జనరల్ మేనేజర్, జెడ్ఆర్ యూసిని చైర్మన్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ, డిప్యూటీ జనరల్ మేనేజర్, కార్యదర్శి ఉదయ్ నాథ్ కోట్లలు అన్నారు. రైల్ నిలయంలో నిర్వహించిన 76వ జోనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో ఏపి రాష్ట్రానికి చెందిన ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, అమలాపురం ఎంపి జీఎం హరీష్ బాలయోగి, సభ్యులు రవి అగర్వాల్, కె నాగేశ్వర్ రావు,ఎ వెంకట రంగయ్య తో పాటు మరో 17 మంది సభ్యులు, దక్షిణ మధ్య రైల్వేకి చెందిన వివిధ విభాగాల ప్రధాన అధిపతులు పాల్గొన్నారు.రైల్వే విజయాలుఈ సందర్భంగా చైర్మన్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ,కార్యదర్శి ఉద యానాథ్ కోట్లలు సమావేశంలో ప్రారంభ ఉపన్యాసం చేస్తూ రైల్వే జోన్ సాధించిన విశేష వనితీరును వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దక్షిణ మధ్య రైల్వే తొలి ఐదు మాసాల్లో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఒరిజినేటింగ్‌ను రూ.8,593కోట్ల స్థూల ఆదాయాన్ని ఆర్జించామని తెలిపారు. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 60.4 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేయడంతో పాటు నిర్మాణంలో ఉన్న నూతన రైలు మార్గాలు మినహా వందశాతం విద్యుదీకరణ పూర్తి చేసామని, దక్షిణ మధ్య రైల్వే మీదుగా మొత్తం 6532రూట్ కి. మీలలో 4655రూట్ కి.మీలకు భారతీయ రైల్వేల స్వదేశీ ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థ అయిన కవచ్ తాజావర్షన్ 4.0మంజూరుచేయబడిందన్నారు.మౌలిక సదుపాయాల అభివృద్ధి మౌలిక సదుపాయాల కల్పన, అనుసంధానం పెంపు గురించి వివరిస్తూ ప్రత్యేక శ్రద్ధతో మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేశామని కాజీపేటబల్హార్షా,కాజీపేటవిజయవాడ, విజయవాడ గూడూరుల మధ్య ట్రిప్లింగ్ రైలు మార్గాలు చివరి దశలో ఉన్నాయన్నారు. జోన్లో 78 స్టేషన్లలో సిసిటివి నిఘా వ్యవస్థ ఏర్పాటు,మరో 453 స్టేషన్లకు ప్రతిపాదనలు జరుగు తున్నాయి.స్టేషన్ పునరాభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యాలు,అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 119 స్టేషన్ల పునరాభివృద్ధి జరుగుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ బేగంపేట, కరీంనగర్, వరంగల్లుస్టేషన్లను మే2025లో ప్రారంభించారని తెలిపారు.ప్రయాణికులకు అధునాతన సౌకర్యాలను అందించడంలో భాగంగా 208 లిఫ్టులు, 92 ఎస్కలేటర్లు ప్రస్తుతం పనిచేస్తున్నాయని,ఈ ఏడాది మరో 7 లిఫ్టులు,4 ఎస్కలేటర్లను ప్రారంభించామనిభద్రతా వేగవంతం చేశామని చెబుతున్నారు.

# ఓ వైపు వర్షం..మరోవైపు ఎండలు ఆంధ్రలో లో వింత వాతావరణం



**హైదరాబాద్,సెప్టెంబర్05:** భారత వాతావరణ శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యమైన హెచ్చరిక జారీ చేసింది.రాబోయే రోజుల్లో రాష్ట్రంలో,ముఖ్యంగా కోస్తాంధ్ర ప్రాంతంలో,వేడి మరియు ఉక్కపోత గణనీయంగా పెరిగే అవకాశం ఉందని స్పష్టం చేసింది.ఈ నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.ఉష్ణోగ్రతల అంచనాలు అంచనాల ప్రకారం,ఈ నెల 10వ తేదీ వరకు కోస్తాంధ్రలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3.1 నుంచి 5 డిగ్రీల వరకు అధికంగా నమోదయ్యే అవకాశం ఉంది. అలాగే,ఈ నెల 12 నుంచి 18 మధ్య ఉత్తర కోస్తాలోనూ ఎండల తీవ్రత అధికంగా ఉండవచ్చని పేర్కొంది.నరసాపురం, బాపట్ల, కావలి వంటి ప్రదేశాల్లో ఇప్పటికే గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు అధికంగా నమోదయ్యాయి.వర్ష సూచన ఒకవైపు అధిక వేడిపై హెచ్చరికలు ఉన్నప్పటికీ,మరోవైపు వర్ష సూచన కొంత ఊరటనిచ్చే అంశం.ఛత్తీస్‌గఢ్,మధ్యప్రదేశ్ ల సమీపంలో కొనసాగుతున్న అల్పపీడనం కారణంగా రానున్న మూడు రోజుల్లో రాష్ట్రంలో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. పలు వాతావరణ నమూనాల ప్రకారం, ఈ నెల 10 తర్వాత వర్షాలు మళ్లీ జోరందుకునే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.

# రాష్ట్రంలో సాఫీగా యూరియా సరఫరా -మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ,సెప్టెంబర్05:** రాష్ట్రంలో సాఫీగా యూరియా సరఫరా సాగుతుందని వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి కింజరపు అచ్చెన్ననాయుడు ప్రకటించారు.ఎక్స్" వేదికగా ఆయన చేసిన పోస్టులో ఎరువుల పంపిణీ విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామని,ఎక్కడ నిరసనలు లేవని వాటిని అణిచివేసే ధోరణి ఉత్పన్నం కాదని కూటమి ప్రభుత్వం అణిచివేత పనులు చేయదని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. యూరియా సరఫరా లో గత ప్రభుత్వం కన్నా 48,478 మెట్రిక్ టన్నుల యూరియాను మార్క్ ఫెడ్ ద్వారా రైతులకు పంపిణీ చేశామని ఆయన పేర్కొన్నారు.పారదర్శక పంపిణీ వ్యవస్థ కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ కు తరలించామనే వార్త పూర్తిగా అవాస్తవమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం లో మార్క్ ఫెడ్ ద్వారా సొసైటీలకు ఎరువుల సరఫరా నిర్వీర్యం చేస్తే.. కూటమి ప్రభుత్వం మార్క్ ఫెడ్ ను గాడిలో పెట్టి సొసైటీలకు అధిక మొత్తంలో యూరియా సరఫరా చేసిందన్నారు. యూరియా సరఫరా,పంపిణీ పూర్తి పారదర్శకంగా అమలు చేస్తూ, గతానికి భిన్నంగా మార్క్ ఫెడ్ పనిచేస్తుందని తెలిపారు. ప్రైవేట్ పంపిణీ నిష్పత్తి ని 50:50 నుండి 70:30 కు పెంచామని,మార్క్ ఫెడ్ ద్వారా (ఆర్ ఎస్ కె, పీఏసీఎస్) 20 ఎక్కువగా యూరియాను పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని వివరించారు.రాష్ట్రంలో సాఫీగా యూరియా సరఫరా -మంత్రి అచ్చెన్నాయుడు గతంతో పోలిస్తే అధిక సరఫరా 2021-22 నుండి 2023-24 వరకు గత ప్రభుత్వం మూడు సంవత్సరాల సరాసరి యూరియా సరఫరా కేవలం 1,55,617 మెట్రిక్ టన్నులు కాగా ఈ ఒక్క సంవత్సరం (2025-26)లో ఆగస్టు చివరి నాటికి 2,04,096 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేశామని మంత్రి తెలిపారు. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం యూరియా సరఫరా 31 శాతం ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. విజిలెన్స్, రెవెన్యూ అధికారుల నిరంతర నిఘా,క్రమం తప్పని తనిఖీలతో అందుబాటు ధరలోనే యూరియా మార్కెట్‌లో ఉందని, ఎటువంటి బ్లాక్ మార్కెట్ లేదని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతులు క్రమశిక్షణతో లైన్లో ఎరువులను తీసుకుంటున్నారని, కానీ వైసీపీ నేతలు వక్రభాష్యం పలకడం వారి చౌకబారుతనమని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవతో కేంద్రంతో సంప్రదింపులు జరపడం వలన రాష్ట్రానికి ఇతర రాష్ట్రాల కంటే అధిక మొత్తంలో యూరియా కేటాయించబడిందని తెలిపారు.

# మోంట్ రష్మోర్ పై తన ముఖం కోసం ట్రంప్ ఆరాటం

**వాషింగ్టన్,సెప్టెంబర్05:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏది చేసినా విచిత్రంగానే ఉంటుంది.ఆమధ్య తనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని,ఆరు యుద్ధాలను ఆపానని,పదేపదే చెప్పుకున్న ట్రంప్ తాజాగా తన మనసులోని మరో కోరికను వ్యక్తం చేశారు.అమెరికా చరిత్రలో నిలిచిపోయిన నలుగురు గొప్ప ఆధ్యక్షుల,ముఖచిత్రాలతో ఉన్న మోంట్ రష్మోర్ పై తన ముఖాన్ని కూడా చూడాలని ఉన్నట్లు కోరారు. ఈ మేరకు ఆ అధ్యక్షుల ముఖాల పక్కనే తన ముఖం ఉన్నట్లుగా రూపొందించిన ఒక ఏఐ వీడియోను ట్రంప్ తన "ఎక్స్" ఖాతాలో పంచుకున్నారు.జాతి నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ఆ నలుగురు దక్షిణ డకోటాలోని బ్లాక్ హిల్స్ లో ఉన్న మోంట్ రష్మోర్ ఒక జాతీయ స్మారక చిహ్నం.ఇక్కడి భారీ గ్రానైట్ పర్వతంపై అమెరికా జాతి నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన మాజీ అధ్యక్షులు జార్జ్ వాషింగ్టన్, థామస్ జెఫర్సన్, థియోడర్ రూజ్వెల్ట్. అబ్రహం లింకన్‌ల 60 అడుగుల ముఖశిల్పాలు చెక్కారు.ఏటా లక్షలాది మంది పర్యాటకులు దీనిని దర్శిస్తుంటారు.ఈ దిగ్గజాల సడిసన తన శిల్పం కూడా ఉండాలనేది ట్రంప్ కోరిక.వంటి అధ్యక్షుల ముఖాలు కూడా మోంట్రష్మోర్పై చేర్చేందుకు ప్రస్తావనకు వచ్చినా,అవేవీ కార్యరూపం దాల్చలేదు.ఈఏడాది ఫిబ్రవరిలో కాంగ్రెస్ సభ్యురాలు అన్నాపౌలినాలూనా.ట్రంప్ ముఖాన్ని అక్కడ చేర్చాలంటూ ప్రతిపాదన కూడా తీసుకువచ్చారు.ఇప్పుడు ట్రంప్ విషయంలో కూడా సాంకేతిక కారణాల వల్ల ఆయన కోరికనెరవేరడం కష్టమేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రతి విషయంలో తనదే పైచేయిగా ఉండాలని ట్రంప్ ప్రయత్నిస్తుంటారు. నోబెల్ బహుమతికితాను అర్హుడని పలు మార్లు దానిపై ఉన్న తన కోరికను వ్యక్తం చేశారు.



# భారతదేశంలో తొలి టెస్లా కారు డెలివరీ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్5:** ప్రపంచ ప్రఖ్యాతి పొందిన ఎలక్ట్రిక్ వాహన తయారీ దిగ్గజం టెస్లా చివరకు భారత్ మార్కెట్లోకి అధికారికంగా ప్రవేశించింది. ముంబైలో తొలి షోరూమ్‌ను ప్రారంభించిన టెస్లా, దేశంలో మొట్టమొదటి కారును విక్రయించింది.మొదటి టెస్లా కారు గౌరవం మహారాష్ట్ర మంత్రికి భారత్‌లో టెస్లా డెలివరీ చేసిన తొలి కారు గౌరవం మహారాష్ట్ర రవాణాశాఖ మంత్రి ప్రతాప్ సర్ నాయక్‌కు దక్కింది. ముంబైలోని టెస్లా ఎక్స్‌పీరియెన్స్ సెంటర్ వద్ద ఆయన తెలుపు రంగు మోడల్ వై కారు తాళాలను స్వీకరించారు.వినూత్న నిర్ణయం ఈ సందర్భంగా మంత్రి ప్రతాప్ సర్ నాయక్ మాట్లాడుతూ, దేశంలో తొలి టెస్లా కారును అందుకోవడం గర్వకారణం.విద్యుత్ వాహనాలపై ప్రజల్లో అవగాహన పెంచే ఉద్దేశంతోనే ఈ కారు కొనుగోలు చేశాను" అని తెలిపారు.టెస్లా వాహనాల వినియోగం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కొంతవరకైనా మేలు జరుగుతుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.చైనా తయారీ టెస్లా వాహనాలు భారత్‌కు దిగుమతి ప్రస్తుతం టెస్లా సంస్థ చైనాలోని షాంఘై ప్లాంట్‌లో తయారైన వాహనాలను భారత్‌కు దిగుమతి చేస్తోంది. ఇదే క్రమంలో,భారత మార్కెట్‌ను పరీక్షిస్తూ ప్రీమియం ఎలక్ట్రిక్ సెగ్మెంట్‌ను టార్గెట్ చేస్తోంది. ఇప్పటికే టెస్లా కంపెనీ భారత్‌లో ప్లాంట్ స్థాపించే అంశంపై కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతోంది. స్థానిక తయారీ ప్రారంభమైతే, టెస్లా కార్ల ధరలు మరింత స్నేహపూర్వకంగా మారే అవకాశం ఉంది.

# సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు

**హైదరాబాద్,సెప్టెంబర్05:** తెలంగాణ మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు లండన్‌లో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్ల కుంగిపోవడాన్ని ఆసరాగా తీసుకుని రాద్ధాంతం చేస్తున్నారని ఆయన అన్నారు.మూడు పిల్లర్లు కుంగితే అంత హడావుడా?హరీశ్‌రావు మాట్లాడుతూ,మేడిగడ్డ బ్యారేజీలో కేవలం మూడు పిల్లర్లు కుంగిపోవడమే నెపంగా ప్రభుత్వం పెద్దప్రచారం చేస్తోందని విమర్శించారు.ఇదిప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం మాత్రమేనని ఆయనఅభిప్రాయపడ్డారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏడాదిన్నర కాలం పూర్తయినా ప్రజలకు గణనీయమైన మేలుచేయలేక పోయిందని హరీశ్ పేర్కొన్నారు. ఇంతకాలం ఏం చేసింది ఈ ప్రభుత్వం? అని ఆయన తీవ్రంగా ప్రశ్నించారు. వానాకాలం విద్యుత్ అవసరాలు తక్కువ–మోటార్లతో నీటిని ఎత్తడంసులువు వానాకాలంలో విద్యుత్ డిమాండ్ తక్కువగా ఉంటుందనీ, అటువంటి సమయంలో బాహుబలి మోటార్లను ఉపయోగించి నీటినిసులభంగా ఎత్తిపోసుకోవచ్చని హరీశ్ వ్యాఖ్యానించారు.




# ల్యాప్‌టాప్‌తో ఫోన్ ఛార్జ్ చేస్తున్నారా?.. తస్మాత్ జాగ్రత్త



ఆఫీసులో లేదా ప్రయాణాల్లో ఉన్నప్పుడు ల్యాప్‌టాప్ ద్వారా ఫోన్‌ను ఛార్జ్ చేయడం చాలామందికి ఒకఅలవాటుగా మారింది.అయితే ఈపద్ధతి ఎంతవరకు సురక్షితం అనేదిచాలామందికి తెలియదు.ల్యాప్‌టాప్ నుండి ఫోన్‌ను ఛార్జ్ చేయడంవల్ల ఫోన్ బ్యాటరీతో పాటు ల్యాప్‌టాప్ బ్యాటరీకి కూడా నష్టం జరుగుతుంది.అంతేకాకుండా,డేటాచోరీకి,వైరస్‌లు ప్రవేశించడానికి కూడా అవకాశం ఉంది.సాధారణంగా ఫోన్ ఛార్జర్లు 2తి (ఆంపియర్స్ )లేదా అంతకంటే ఎక్కువవిద్యుత్‌ను అందిస్తాయి,దీనివల్ల ఫోన్ వేగంగా ఛార్జ్ అవుతుంది. కానీ ల్యాప్‌టాప్‌లోని 2.0పోర్ట్ కేవలం0.5తి,3.0పోర్ట్0.9విద్యుత్‌ను మాత్రమే అందిస్తాయి.ఈ తక్కువ విద్యుత్ సరఫరా కారణంగా ఫోన్ ఛార్జింగ్ చాలా నెమ్మదిగా జరుగుతుంది.ఇలా నెమ్మదిగా ఛార్జ్ చేయడం వల్ల బ్యాటరీ ఆరోగ్యం దెబ్బతింటుంది, దాని జీవితకాలం తగ్గుతుంది.ఈ పద్ధతిలో ఫోన్‌ను ఛార్జ్ చేయడం వల్ల పరికరాలు వేడెక్కే ప్రమాదం కూడా ఉంది.ల్యాప్‌టాప్ ద్వారా ఛార్జింగ్ చాలా నెమ్మదిగా ఉంటుంది కాబట్టి, ఫోన్‌ను ఎక్కువసేపు కనెక్ట్ చేసి ఉంచడం వల్ల అది వేడెక్కుతుంది.ఈ వేడి బ్యాటరీని దెబ్బతీస్తుంది. అంతేకాక, ల్యాప్‌టాప్‌ను ఛార్జ్ చేస్తూ ఫోన్‌ను కనెక్ట్ చేస్తే విద్యుత్ నిర్వహణలో తేడాల వల్ల షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం కూడా ఉంది.ల్యాప్‌టాప్‌కు ఫోన్‌ను కనెక్ట్ చేసినప్పుడు డేటా ట్రాన్స్‌ఫర్ కూడా జరుగుతుంది. దీనివల్ల ల్యాప్‌టాప్‌లో ఏమైనా వైరస్ లేదా మాల్వేర్ ఉంటే అది ఫోన్‌లోకి ప్రవేశించే అవకాశం ఉంది.అలాగే,ఇతరుల ల్యాప్‌టాప్‌కు మీ ఫోన్‌ను కనెక్ట్ చేస్తే మీ వ్యక్తిగత సమాచారం దొంగిలించబడే ప్రమాదం ఉంది.అంతేకాకుండా,ల్యాప్‌టాప్ బ్యాటరీతో నడుస్తున్నప్పుడు ఫోన్‌ను ఛార్జ్ చేస్తే ల్యాప్‌టాప్ బ్యాటరీ కూడా త్వరగా అయిపోతుంది. దీనివల్ల దాని జీవితకాలం కూడా తగ్గుతుంది.ఈ కారణాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని,అత్యవసర పరిస్థితుల్లో తప్ప ల్యాప్‌టాప్ నుండి ఫోన్‌ను ఛార్జ్ చేయకపోవడం మంచిది.మీ పరికరాల భద్రత కోసం ఎల్లప్పుడూ వాటి అసలు ఛార్జర్లనే ఉపయోగించడం ఉత్తమం.

# వందే భారత్ స్లీపర్ వర్షెన్ వచ్చేస్తోంది



భారతీయ రైల్వే ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే పలుమార్గాల్లో సెమీహైస్పీడ్ రైళ్లు పరుగులుపెడుతున్నాయి.ఈ రైళ్లకుప్రయాణికుల నుంచి ఆదరణ లభిస్తుండడంతో సుదూర ప్రాంతాల ప్రయాణికులను దృష్టిలో పెట్టుకొని వందే భారత్‌లో స్లీపర్ వెర్షన్‌ను తీసుకువస్తున్న విషయం తెలిసిందే.ప్రపంచ స్థాయి అత్యాధునిక సౌకర్యాలతో స్లీపర్ రైళ్లను తీసుకువస్తున్నది. ఇప్పటికే దేశవ్యాప్తంగా పలు నగరాల మధ్య ఈ రైలు ట్రయల్స్ నిర్వహించింది.ఈ నేపథ్యంలో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కించేందుకు సిద్ధమైంది. ఈనెల చివరి నాటికి దేశంలోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలు అందుబాటులోకి రానున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించారు.దేశంలోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలును బీహార్ నుంచి ప్రారంభించనున్నట్లు సదరు వర్గాలు తెలిపాయి.త్వరలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో తొలి వందే భారత్ స్లీపర్ రైలును ఢిల్లీపాట్నా మధ్య ప్రారంభించే అవకాశం ఉందని సదరు వర్గాలు పేర్కొన్నాయి.ఈ రైలు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. దాంతో ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనున్నది. వందే భారత్ స్లీపర్ రైలులో మొత్తం 16 కోచ్‌లుంటాయి.ఇందులో 11 థర్డ్ ఏసీ టైర్ కోచ్‌లుంటాయి.నాలుగు సెకండ్ఏసీ టైర్‌కోచ్‌లు, ఒకటిఫస్ట్ ఏసీకోచ్ ఉంటుంది.ఫస్ట్ ఏసీ కోచ్‌లో 24 బెర్తుంటాయి.ఇక సెకండ్ ఏసీ కోచ్‌లో 48 సీట్లు ఉంటాయి.థర్డ్ ఏసీ కోచ్‌లోని ఐదింటిలో 67 బెర్తులు,మరో నాలుగింట్లో 55 బెర్తుల చొప్పున ఉంటాయి.రైలు సహాయక సిబ్బంది కోసంసైతం 38ప్రత్యేక బెర్తులంటాయి.దృష్టిలోపం ఉన్న ప్రయాణికులకు సహాయం అందించేందుకు బ్రెయిలీ నావిగేషన్ సైతం అమర్చారు. వందే భారత్ స్లీపర్ రైలులో ఒకేసారి 823 మంది ప్రయాణికులు ప్రయాణించేందుకు అవకాశం ఉంటుంది.వందే భారత్ స్లీపర్ రైలుకు చాలానే ప్రత్యేకలున్నాయి.విమానం తరహాలో ప్రయాణికులు ఈ రైలులో సౌకర్యాలుంటాయి. ఈ రైలు ముందు విలాసవంతమైన హోటల్స్ సై తందిగదుడు పేనని రైల్వేవర్గాలు పేర్కొంటున్నాయి. రైలులో ఫైర్ సేఫ్టీతో పాటు ప్రతి బెర్త్ వద్ద అత్యవసర స్టాప్ బటన్స్ సైతం ఉంటాయి. ప్రయాణికులు సౌకర్యవంతంగాప్రయాణించేందుకు బెర్తులను మెరుగైన కుషన్‌తోఏర్పాటుచేశారు.

# లిటిల్ హార్ట్స్ సినిమా రివ్యూ కామెడీ ఎంటర్‌టైనర్




**టాలీవుడ్, సెప్టెంబర్05:** 90స్‌మిడిల్ క్లాస్‌బయోపిక్ వెబ్‌సిరీస్ ద్వారా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు ఆదిత్య హసన్, ఇప్పుడు నిర్మాతగా మారి తెరపైకి తీసుకువచ్చిన చిత్రం లిటిల్ హార్ట్స్.ఈ సినిమాలో హీరోగా యూట్యూబర్ మౌళి నటించాడు.ఆయనను గతంలో వెబ్ సిరీస్‌లో చూసిన ప్రేక్షకులు ఈసారి సిల్వర్ స్క్రీన్ మీద చూడటానికి ఆసక్తిగా ఉన్నారు. మరి ఈ చిత్రం ఎలా ఉందో చూద్దాం.కథఇంజనీరింగ్ ఎంట్రన్స్ లో ఫెయిల్ అయిన అఖిల్ (మౌళి) బీటెక్‌సీట్ కోసం లాంగ్ టర్మ్ కోచింగ్ సెంటర్‌లో చేరుతాడు.అక్కడ కాత్యాయని (శివానినాగారం) ను కలుస్తాడు.ఆమెను చూడగానే ప్రేమలోపడతాడు.ఐలవ్‌యు చెప్పిన తర్వాత కాత్యాయని చెప్పిన విషయం అఖిల్‌నుడైలమాలో పడేస్తుంది. అక్కడినుంచి అతని ప్రేమకథ మలుపులు తిరుగుతుంది.మరోవైపు కొడుకు సాఫ్ట్వేర్ ఇంజనీర్ అవుతాడు అనికలలు కంతుంటాడు గోపాలరావు (రాజీవ్ కనకాల).ఇక మొదట అఖిల్ ప్రేమను పురస్కరించినా కూడా.తర్వాత ఓకే చెప్తుంది కాత్యాయని.వాళ్ళిద్దరూ ఒకటయ్యారా లేదా పెళ్లి చేసుకున్నారా లేదా అనేదిఅసలు కథ.నో కథ.నో కాకరకాయ్ ఓన్లీ ఎంజాయ్.ప్యూర్ నిబ్బా నిబ్బి లవ్ స్టోరీ ఎలా ఉంటుంది అని అడిగితే.లిటిల్ హార్ట్స్ సినిమాచూపిస్తే సరిపోతుంది.చూస్తున్నంత సేపు నవ్వుకుంటే చాలు అన్నట్టు ఈ సినిమా తెరకెక్కించాడు దర్శకుడు సాయి మార్తాండ్.ఎక్కడా సీరియస్ నెస్ ఉండదు.ఓన్లీ ఎంటర్టైన్మెంట్.. డైలాగ్స్ మీద వెళ్ళిపోతుంది సినిమా.విశ్లేషణ ఎపిసోడ్స్ వైజ్ గా కథ రాసుకున్నాడు దర్శకుడు సాయి. అందులోనే కావాల్సినంత కామెడీ జనరేట్ చేశాడు.కొన్ని హిలేరియస్ సీక్వెన్స్ లు ఉన్నాయి సినిమాలో.మరీ ముఖ్యంగా సెకండాఫ్ లో వచ్చే ఓ పాట ఎపిసోడ్ కడుపులు చెక్కలు చేసింది.మౌళి అండ్ గ్యాంగ్‌చేసినఅల్లరిబాగుంది. లవ్ ట్రాక్ కూడా ఆకట్టుకుంటుంది.2 గంటలు ఫాస్ట్ గా వెళ్ళిపోయింది.రాజీవ్ కనకాల, మౌళి మధ్య వచ్చేసన్నివేశాలుచాలాబాగున్నాయి.అలాగే ఎస్ఎస్ కాంచి సీన్స్ కూడా ఆకట్టుకుంటాయి. ఫ్యామిలీ మొత్తం చూడగలిగే సన్నివేశాలు ఉండడం ఈ సినిమాకు మేజర్ ప్లస్ పాయింట్.

# వినాయకుడి మండపం వద్ద కోమటిరెడ్డి రగడ



**హైదరాబాద్, సెప్టెంబర్05:** నల్గొండలోని గణేశ్ నవరాత్రిఉత్సవాల వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. నల్గొండ పాతబస్తీలో ఉన్న ఒకటో నంబర్ వినాయకుడి మండపం దగ్గర మంత్రికోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.మాట్లాడుతుండగా,బీజేపీనాయకులు, కార్యకర్తలు ఆయన ప్రసంగాన్నిఅడ్డుకున్నారు.ఒక పవిత్రమైన పండుగ వేదికపై రాజకీయ ప్రసంగాలు చేయడంపై బీజేపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బీజేపీ,కాంగ్రెస్ వర్గాల మధ్య తోపులాట ఈ ఘటనతో కాంగ్రెస్,బీజేపీ శ్రేణుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. అది తోపులాటకు దారితీయడంతో ఆప్రాంతంలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు రెండు వర్గాలను చెదరగొట్టి,పరిస్థితిని అదుపులోకి తీసుకు రావడానికిప్రయత్నించారు.ఈఘర్షణనేపథ్యంలో,నల్గొండ బీజేపీ అధ్యక్షుడు నాగంవర్షిత్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించేందుకు ప్రయత్నించారు.అయితే,తమ నాయకుడి అరెస్టును నిరసిస్తూ బీజేపీ కార్యకర్తలు పోలీసులను అడ్డుకున్నారు.పోలీసుల చర్య ఏకపక్షంగా ఉందని,అధికార పార్టీకిఅనుకూలంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. అన్యాయంగా అరెస్టులు చేస్తేచూస్తూ ఊరుకోబోమని వారు హెచ్చరించారు.ఈ సందర్భంగా పోలీసులకు,బీజేపీకార్యకర్తలకు మధ్యతీవ్రవాగ్వాదం చోటుచేసుకుంది.అనంతరం పోలీసులు వారిని చెదరగొట్టి,పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

# జిఎస్టి తగ్గింపుతో సామాన్యులకు ఊరట



**హైదరాబాద్, సెప్టెంబర్05:** న్యూఢిల్లీలో జరిగిన 56వ వస్తుసేవల పన్ను (జిఎస్టి) మండలి సమావేశంలో,దేశవ్యాప్తంగాసామాన్యులు,రైతులు ,మధ్యతరగతి,యువతకు నేరుగా ఆర్థిక ఊరట కలిగించేలా జిఎస్టి స్లాబ్లను సులభతరం చేసి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని బిజెపి రాష్ట్రఅధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు అన్నారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలకు మేలు జరిగేలా జిఎస్టి ట్యాక్స్ తగ్గిస్తూ కౌన్సిల్ నిర్ణయాలు తీసుకుందన్నారు. 12శాతం, 28శాతం పన్నుస్లాబ్లను పూర్తిగా రద్దు చేయడం ద్వారా అనేక నిత్యావసర వస్తువులు ఇప్పుడు 5 శాతంస్లాబ్లలోకి వస్తాయని,మరికొన్ని వస్తువులపై జిఎస్టి శాతం జీరోకు తగ్గించబడ్డదని ఆయన వివరించారు.మోడీ ప్రభుత్వ ఆర్థిక ఊరట నరేంద్ర మోడీ ప్రభుత్వం,కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో జిఎస్టి రేట్ల తగ్గింపుద్వారాసామాన్యులు,రైతులు,విద్యార్థులు, మహిళలు, యువతకు నేరుగా ఆర్థిక ఊరట కల్పిస్తుందన్నారు. వినాయకచవితి, బతుకమ్మ, దసరా పండుగల వేళ బహుమతిగా పేద, మధ్యతరగతి ప్రజలకు అత్యవసర వస్తువులపై ట్యాక్స్ తగ్గించడం పట్ల బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ స్వాగతం తెలిపింది.ప్రధాని నరేంద్ర మోడీ, నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర అధ్యక్షులు, ఇది దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం ఏమి సాధించలేక, ప్రధాని మోడీపై విమర్శలు చేయడమే చేస్తోందని విమర్శించారు.జిఎస్టి తగ్గింపుతో సామాన్యులకు ఊరట–బిజెపి రాంచంద్రావు తెలంగాణలో రాజకీయ పరిణామాలు ప్రధాని మోడీ తల్లిపై చేసిన వ్యాఖ్యలను బిజెపి తీవ్రంగా ఖండించింది. జిఎస్టి తగ్గింపుతో పండుగ సమయంలో ఊరట ఇచ్చినందుకు బిజెపి తెలంగాణరాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో పాలభిషేకం కార్యక్రమంచేపట్టాలని నిర్ణయించింది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా భాగ్యనగర గణేష్‌నిమజ్జన శోభాయాత్రకు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు.మొజంజాహి మార్కెట్లో గణేష్ ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు శోభాయాత్రలో పాల్గొని, కొన్ని అభివృద్ధి కార్యక్రమాలను ద్వారా ప్రారంభించనున్నారని తెలిపారు.భారత్ ఇప్పుడు అమెరికా,రష్యా వంటి దేశాలపై ఆధారపడకుండా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందని పేర్కొన్నారు. తెలంగాణలో యూరియా కృత్రిమకొరతను కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టిస్తోందని,కానీ మోడీప్రభుత్వందేశవ్యాప్తంగా యూరియా సరఫరా చేస్తుందని, రాష్ట్రంలో బ్లాక్ మార్కెట్‌ను అడ్డుకోలేకపోతున్నదని అన్నారు.

# కవిత, హరీశ్ మధ్య విభేదాలు ఎప్పటినుంచో ఉన్నాయి



**హైదరాబాద్, సెప్టెంబర్05:** బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ కుటుంబంలో అంతర్గత విభేదాలు బయటపడటం తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది.కేసీఆర్ సన్నిహితుడు గాదె ఇన్నయ్య చేసిన వ్యాఖ్యలు ఈ దుమారానికి మరింత ఆజ్యం పోశాయి.కవిత,హరీశ్ రావుల మధ్య నెలకొన్న విభేదాలు ఈనాటివి కాదని, దశాబ్దాల నాటివని ఇన్నయ్య వెల్లడించారు.ఈ వివాదానికి శాశ్వత పరిష్కారం కావాలంటే కేసీఆర్ సతీమణి శోభ జోక్యం అనివార్యమని ఆయన అభిప్రాయపడ్డారు.హరీశ్ రావు, కవిత మధ్య దశాబ్దాల వివాదం ఇటీవల పార్టీ నుంచి బహిష్కరణకు గురైన కవిత, పార్టీ అధినేత కేసీఆర్‌కు చెడ్డపేరు రావడానికి హరీశ్ రావే ప్రధాన కారణమని ఆరోపించారు. ఈ పరిణామం బీఆర్ఎస్ శ్రేణుల్లో తీవ్ర గందరగోళం సృష్టించింది. ఈ నేపథ్యంలో ఒక టీవీ చర్చా కార్యక్రమంలో పాల్గొన్న గాదె ఇన్నయ్య మాట్లాడుతూ, కవితహరీశ్ రావుల మధ్య వివాదం 1999,2000 సంవత్సరాల నుంచే ఉందని,ఈ విషయాలన్నీ తనకు తెలుసని అన్నారు. అయితే, కుటుంబ గౌరవం దృష్ట్యా పూర్తి వివరాలు వెల్లడించడం సరికాదని పేర్కొన్నారు.ఈ సమస్య పరిష్కారం కావాలంటే కేసీఆర్ సతీమణి శోభ జోక్యం చేసుకుని,అంతా సద్దుమణి గేలాచూడాలని ఆయననొక్కి చెప్పారు. హరీశ్ రావుతోనే కాకుండా,కవితకు కేటీఆర్‌తో మరియు కుటుంబంలోని ఇతరులతో కూడా విభేదాలు ఉన్నాయని ఇన్నయ్య పరోక్షంగా సూచించారు.1999లో ఆ కుటుంబంలో అసలేం జరిగిందనే విషయం ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ అంతర్గత కలహాలు బీఆర్ఎస్ భవిష్యత్తుపై ఎలాంటి ప్రభావం చూపుతాయోనని పార్టీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# రూ.100కే మహిళల వరల్డ్ కప్ మ్యాచ్ టికెట్



**న్యూఢిల్లీ, సెప్టెంబర్03:** క్రికెట్ అభిమానులకు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) రెండు ప్రత్యేకమైన షుభవార్తలు అందించింది. సుదీర్ఘ విరామం తర్వాత భారత్‌లో జరగనున్న మహిళల ప్రపంచకప్ ప్రారంభోత్సవాల్లో, ప్రముఖ గాయని శ్రేయా ఘోషల్ తన గొప్ప గానంతో అభిమానులను అలరించనున్నారు.సెప్టెంబర్ 30న గౌహతిలో జరగనున్న భారత్‌శ్రీలంక తొలి మ్యాచ్‌కు ముందు ఈ ప్రారంభోత్సవాలు ఉంటాయి. ఈ వేడుకల్లో, మహిళల ప్రపంచకప్ కోసం రూపొందించిన అధికారిక గీతం ˇబ్రింగ్ ఇట్ హోమ్ను శ్రేయా ఘోషల్ స్వయంగా ఆలపించనున్నారు. ఐసీసీ ప్రకారం, ఈ ప్రదర్శన మహిళల క్రికెట్‌లోని స్ఫూర్తిని, ఐక్యతను చాటేలా ఉంటుంది. అభిమానులు, మహిళా క్రికెట్‌కి ఇచ్చే ప్రోత్సాహాన్ని మరో మణికట్టు వలె అనుభూతి చెందుతారని ఐసీసీ పేర్కొంది.చారిత్రాత్మక టికెట్ నిర్ణయం మహిళల క్రికెట్‌కు మరింత ఆదరణను అందించడానికి, ఐసీసీ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఈ టోర్నమెంట్‌లోని అన్ని లీగ్ మ్యాచ్‌ల మొదటి దశ టికెట్ ధరను రూ.100గా నిర్ణయించారు.ఇది ఐసీసీ ఈవెంట్‌లలో అత్యంత తక్కువ ధర కావడం విశేషం.ఈ నిర్ణయం వల్ల స్టేడియాలు అభిమానులతో నిండిపోతాయని, మహిళల క్రికెట్‌కు గల ప్రోత్సాహం పెరుగుతుందని ఐసీసీ భావిస్తోంది. చిన్న టికెట్ ధర, పెద్ద ప్రేక్షకుల సమూహాన్ని ఆకర్షించే అవకాశం కలిగిస్తుందని అధికారులు అన్నారు.టికెట్ విక్రయ విధానం టికెట్ల విక్రయాలను గూగుల్ పేతో ప్రత్యేకంగా జతకట్టారు. మొదటి దశలో అన్ని లీగ్ మ్యాచ్‌ల టికెట్లు గూగుల్ పే యూజర్లకు మాత్రమే అందుబాటులో ఉంటాయి. రెండో దశ టికెట్ల అమ్మకాలు సెప్టెంబర్ 9 నుండి ప్రారంభమవుతాయి.భారతదేశం 12 సంవత్సరాల తర్వాత మహిళల ప్రపంచకప్‌కు ఆతిథ్యం ఇవ్వనుండగా, ఈ టోర్నీలో మొత్తం ఎనిమిది జట్లు టైటిల్ కోసం పోటీపడతాయి. ఇది మహిళల క్రికెట్ కోసం ఒక భారీ కార్యక్రమంగా ఉంటుందని ఐసీసీ పేర్కొంది.ప్రారంభోత్సవాల్లోని సంగీత ప్రదర్శనలు, చిన్న టికెట్ ధర, మహిళా క్రికెట్ పట్ల అభిమానుల ఉత్సాహం ఇవి ఈ టోర్నమెంట్‌ను మరింత ఆకర్షణీయంగా చేస్తాయి. ।దిది ప్రకటించినట్టు, స్టేడియాల్లో సమూహంగా పర్యవేక్షణ, ఆటగాళ్ల ప్రదర్శనలు, అభిమానుల ఉత్సాహం ఇవి మిశ్రమంగా, విజయవంతమైన మహిళల క్రికెట్ ప్రపంచకప్‌ను రూపొందిస్తాయి.శ్రేయా ఘోషల్ ప్రదర్శన, చారిత్రాత్మక టికెట్ ధరలు, పెద్ద సంఖ్యలో అభిమానులు మూడు కీలక అంశాలు ఈ మహిళల ప్రపంచకప్‌ను ప్రత్యేకంగా నిలుపుతున్నాయి. సూపర్‌స్టార్ల ప్రదర్శనలు, చిన్న టికెట్ ధర ద్వారా ప్రేక్షకుల అధిక హాజరు, మహిళా క్రికెట్ పట్ల పెరుగుతున్న ఆసక్తి అన్నీ కలసి ఈ టోర్నమెంట్‌ను మరింత చైతన్యవంతం చేస్తాయి.

# మూడు సార్లు యూఎస్ ఓపెన్ ఫైనల్ చేరిన ప్లేయర్‌గా సబలెంకా



**న్యూఢిల్లీ, సెప్టెంబర్05:** ప్రతిష్టాత్మక టెన్నిస్ గ్రాండ్‌స్లామ్‌లలో ఒకటైన యూఎస్ ఓపెన్‌లో ఈసారి కూడా సూపర్ టాప్ ఫార్మ్‌లో కొనసాగుతోంది బెలారస్ స్టార్ ప్లేయర్ అరినా సబలెంకా.ప్రపంచవ్యాప్తంగా టెన్నిస్ అభిమానులు ఆసక్తిగా వీక్షిస్తున్న ఈ టోర్నీలో,సబలెంకా తన ఆటతీరుతో మరోసారి తన స్థాయిని నిరూపించింది. భారత కాలమానం ప్రకారం శుక్రవారం తెల్లవారు జామున జరిగిన మహిళల సింగిల్స్ తొలి సెమీఫైనల్లో, అమెరికన్ ప్లేయర్ జెస్సికా పెగులాపై గట్టి పోరాటం తర్వాత గెలుపొందిన సబలెంకా, వరుసగా మూడోసారి యూఎస్ ఓపెన్ ఫైనల్‌కు అర్హత సాధించడం విశేషం.మహిళల సింగిల్స్ తొలి సెమీఫైనల్లో టాప్ సీడ్ అరీనా సబలెంకా 46,63,64 తేడాతో నాలుగో సీడ్ జెస్సికా పెగులాను ఓడించింది.2023, 2024తో పాటు తాజా ఎడిషన్‌లోనూ సబలెంకా ఫైనల్ చేరింది.గతేడాది జరిగిన ఫైనల్లోనూ పెగులాను సబలెంకా చిత్తు చేసింది.మరోసారి పెగులాపై పై చేయి సాధించింది.ఫైనల్లో విజయం సాధిస్తే యూఎస్ ఓపెన్‌లో హ్యాట్రిక్ టైటిల్స్ గెలిచిన రెండో ప్లేయర్‌గా నిలుస్తుంది.2012-2014 మధ్య అమెరికా స్టార్ సెరెనా విలియమ్స్ వరుసగా మూడు టైటిళ్లు గెలిచింది.పెగులాతో 2 గంటల 40 నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో సబలెంకా తొలి సెట్‌ను కోల్పోయింది.ఈ సెట్‌లో సబలెంకా అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకుంది.బ్రేక్ పాయింట్స్ సాధించిన సబలెంకా రెండో సెట్‌లో పుంజుకున్న ఈ వరల్డ్ నెంబర్ 1 ప్లేయర్..తనకే సాధ్యమైన పవర్‌ఫుల్ గేమ్‌తో పెగులాను ఒత్తిడిలోకి నెట్టింది.చివరి వరకు ఆధిక్యం కాపాడుకొని సెట్‌ను సొంతం చేసుకుంది.ఆఖరి సెట్‌లో బ్రేక్ పాయింట్స్ సాధించిన సబలెంకా సునాయస విజయాన్నందుకొని ఫైనల్‌కు దూసుకెళ్లింది.ఈ మ్యాచ్‌లో సబలెంకా 8 ఏస్‌లతో పాటు 43 విన్నర్లు కొట్టగా నాలుగు డబుల్ ఫాల్ట్స్ చేసింది.7 బ్రేక్ పాయింట్స్ అవకాశాలు రాగా మూడింటిని ఖాతాలో వేసుకుంది. మరోవైపు పెగులా 3 ఏస్‌లతో పాటు 21 విన్నర్లు కొట్టింది.4 డబుల్ ఫాల్ట్స్‌తో పాటు 32 అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకుంది.7 బ్రేక్ పాయింట్స్ అవకాశాల్లో రెండింటిని మాత్రమే సొంతం చేసుకుంది.సబలెంకా మొత్తం 90పాయింట్స్ రాబట్టగా పెగులా88 పాయింట్స్‌కేపరిమితమైంది.సబలెంకా 16 గేమ్స్ గెలిస్తే పెగులా 13 గేమ్స్ గెలిచింది.ఆదివారం జరిగే ఫైనల్లో సబలెంకా అమెరికా స్టార్ అమాండా అనిసిమోవాతో తలపడనుంది.

# వన్డే క్రికెట్‌లో సరికొత్త ప్రపంచ రికార్డు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్04:** దక్షిణాఫ్రికా యువ క్రీడాకారుడు మాథ్యూ బ్రీట్జ్కే వన్డే క్రికెట్‌లో అద్భుతమైన రికార్డును సృష్టించాడు.అంతర్జాతీయ వేదికపై కొత్తగా అడుగుపెట్టిన ఈ ఆటగాడు,తాను ఆడిన మొదటి ఐదువన్డేల్లోనూ అర్ధశతకానికి పైగా పరుగులునమోదు చేసి అరుదైనఘనత సాధించాడు. ఇప్పటివరకు ప్రపంచ క్రికెట్ చరిత్రలో ఈ రికార్డు ఎవరికీ దక్కకపోవడం విశేషం. తన కెరీర్ ఆరంభంలోనే ఇంత పెద్ద రికార్డును సొంతం చేసుకోవడంతో బ్రీట్జ్కే పేరు గిన్నిస్‌లో నిలిచిపోయింది.లండన్‌లోని లార్డ్స్ మైదానంలో ఇంగ్లండ్‌తో జరిగిన రెండోవన్డేలో ఈఘనతను బ్రీట్జ్కే తనఖాతాలో వేసుకున్నాడు.దూకుడైన శైలిలో బ్యాటింగ్ చేస్తూ తన ఆటతీరుతో ప్రేక్షకులను అలరించాడు.77 బంతుల్లో 7బౌండరీలు,3సిక్సర్లు బాదిన బ్రీట్జ్కే 85 పరుగులు సాధించాడు. అతను సెంచరీ వైపు దూసుకుపోతున్న సమయంలో ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ వేసిన అద్భుతమైన బంతిని ఎదుర్కోలేక మైదానం వీడాడు.సెంచరీని చేజార్చుకున్నా,తన అద్భుతమైన బ్యాటింగ్‌తో మ్యాచ్‌కు హైలైట్‌గా నిలిచాడు.నాలుగు అర్ధ సెంచరీలు ఉన్నాయి.ఇప్పటివరకు కేవలం ఐదు వన్డేలు మాత్రమే ఆడిన బ్రీట్జ్కే, 92.60 సగటుతో మొత్తం 463 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ,నాలుగు అర్ధ సెంచరీలు ఉన్నాయి. అతడి అత్యధిక స్కోరు 150 పరుగులు. వరుసగా ఐదు మ్యాచుల్లో 50కి పైగా స్కోర్లు చేయడం ద్వారా జాంటీ రోడ్స్, క్వింటన్ డి కాక్, హెన్రిచ్ క్లాసెన్ వంటి దక్షిణాఫ్రికా దిగ్గజాల సరసన నిలిచాడు.ఇక మ్యాచ్ విషయానికొస్తే టాస్ గెలిచిన ఇంగ్లండ్ తొలుత ఫీల్డింగ్ ఎంచుకుంది. దక్షిణాఫ్రికాకు ఓపెనర్లు మార్క్రమ్ (49), రికల్టన్ (35) మంచి శుభారంభం ఇచ్చారు. ఆ తర్వాత బ్రీట్జ్కే (85),ట్రిస్టన్ స్టబ్స్(58) అర్ధ సెంచరీలతో రాణించారు. చివర్లో డెవాల్డ్ బ్రెవిస్ కేవలం 20 బంతుల్లోనే 42 పరుగులు చేయడంతో దక్షిణాఫ్రికా నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 330 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇంగ్లండ్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్ 4 వికెట్లు పడగొట్టగా, ఆదిల్ రషీద్ 2 వికెట్లు తీశాడు.

# అనిల్ అంబానీపై సీబీఐ కేసు నమోదు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్05:** రిలయన్స్ గ్రూప్ అధినేత అనిల్ అంబానీ మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో చుట్టుముట్టబడిన ఆయనపై తాజాగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఫిర్యాదు చేయడంతో కొత్త కేసు నమోదు అయ్యింది. ఈ కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) దర్యాప్తు చేపట్టనుంది.ఎస్‌బీఐ ఫిర్యాదు వివరాలు ఆగస్టు 21న ముంబైలోని ఎస్‌బీఐ అధికారులు సీబీఐని ఆశ్రయించారు. రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ (ఆర్సీఓఎమ్) మరియు దాని డైరెక్టర్ అనిల్ అంబానీ తప్పుడు అకౌంట్స్ చూపించి మోసపూరితంగా రూ.2,219 కోట్ల రుణం పొందారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా ఇంటర్ కంపెనీ లావాదేవీల రూపంలో లోన్ మళ్లింపులు జరిగాయని ఎస్‌బీఐ ఆరోపించింది.బ్యాంకుకు భారీ నష్టం ఎస్‌బీఐ సమర్పించిన నివేదిక ప్రకారం, తప్పుడు లావాదేవీలు, కల్పిత అకౌంటింగ్ పద్ధతుల కారణంగా బ్యాంకుకు రూ.2,929.05 కోట్ల వరకు నష్టం కలిగిందని స్పష్టం చేసింది. ఈ మోసంలో కొంతమంది ప్రభుత్వ ఉన్నతాధికారులు మరియు ఇతర వ్యక్తులు కూడా పాలుపంచుకున్నారని ఎస్‌బీఐ అభిప్రాయపడింది.సీబీఐ కేసు నమోదు ఈ ఫిర్యాదు ఆధారంగా సీబీఐ క్రిమినల్ కాన్స్పిరసీ, చీటింగ్, క్రిమినల్ బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్, క్రిమినల్ మిస్‌కండక్ట్ కేసులను నమోదు చేసింది. ఇండియన్ పీనల్ కోడ్ తో పాటు ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ కింద కూడా ఆరోపణలు నమోదు చేయబడ్డాయి. దీంతో అనిల్ అంబానీపై మళ్లీ చట్టపరమైన ఇబ్బందులు తలెత్తనున్నాయి.అనిల్ అంబానీ ప్రతినిధి వివరణ ఈ విషయంపై అనిల్ అంబానీ తరఫున ఒక ప్రతినిధి స్పందించారు. ˇఎస్‌బీఐ ఈ కేసును దాదాపు పది సంవత్సరాల క్రితం నమోదు చేసింది.ఆ సమయంలో అనిల్ అంబానీ కేవలం నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా మాత్రమే ఉన్నారు. రోజువారీ కార్యకలాపాల్లో ఆయన ప్రత్యక్ష ప్రమేయం ఏమీ లేదు" అని పేర్కొన్నారు. అలాగే,ఇప్పటికే ఐదుగురు నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లపై కేసులను ఎస్‌బీఐ ఉపసంహరించుకుందని గుర్తు చేశారు.ప్రస్తుతం రిలయన్స్ కమ్యూనికేషన్స్ పరిస్థితి ఇప్పటికే ఆర్థిక సంక్షోభంలో ఉన్న రిలయన్స్ కమ్యూనికేషన్స్,ప్రస్తుతం ఎస్‌బీఐ ఆధ్వర్యంలోని కమిటీ ఆఫ్ క్రెడిటర్స్ పర్యవేక్షణలో నడుస్తోంది. బ్యాంకులకు వేల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిన ఈ కంపెనీకి గత కొన్ని సంవత్సరాలుగా వ్యాపార పరంగా పెద్దగా అభివృద్ధి జరగలేదుఅనిల్ అంబానీ ఖండన అనిల్ అంబానీ తరఫు ప్రతినిధి ఈ ఆరోపణలను ఖండిస్తూ–ఈ ఆరోపణలు వాస్తవానికి దూరంగా ఉన్నాయి. అనిల్ అంబానీపై వ్యక్తిగతంగా మోసం చేసినట్లు ఆరోపణలు చేయడం అన్యాయం"అని పేర్కొన్నారు. ఒకప్పుడు దేశంలోని అగ్రగామి పారిశ్రామిక వేత్తల్లో ఒకరిగా పేరుగాంచిన అనిల్ అంబానీ, గత దశాబ్దం నుండి ఆర్థిక ఇబ్బందులు, కేసులు, వివాదాలతో ఇబ్బందులు పడుతున్నారు.తాజా సీబీఐ కేసుతో ఆయనకు చట్టపరమైన సమస్యలు మరింత పెరగనున్నాయి. ఈ కేసు దర్యాప్తు ఏ విధంగా ముందుకు సాగుతుందో, ఆయన భవిష్యత్తు వ్యాపార, రాజకీయ అవకాశాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి.

# పునరావాస వసతులకు రూ.739 కోట్ల టెండర్లు

**విజయవాడ, సెప్టెంబర్05:** పోలవరం పునరావాస కాలనీల ఇళ్ల నిర్మాణాలు,మౌలిక వసతుల కల్పన కోసం రూ.739 కోట్లతో టెండర్లు పిలిచామని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు.పోలవరం నిర్మాణంతోపాటు భూసేకరణ,పునరావాసం పనులకు సమ ప్రాధాన్యమివ్వాలని అధికారులను ఆయన ఆదేశించారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ,పోలవరం పునరావాస పనులపై మంత్రి సమీక్షించారు.పనుల పురోగతిపై సమీక్ష ఈ సందర్భంగా నిమ్మల మాట్లాడుతూ వర్షాకాలం,భారీ వరదల్లో సైతం డివాటరింగ్ చేస్తూ పోలవరం పనులు జరుగుతుండటంపై విదేశీ నిపుణులు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. బట్రస్ డ్యామ్తో ఎగువ కాఫర్ డ్యామ్ సీపేజ్ను కంట్రోల్ చేసి పనులు చేయగలుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్యాప్రోక్పిల్ పనులపై సంతృప్తిని వ్యక్తం చేస్తున్నట్లు, అదే సమయంలో మోడల్ డ్యామ్ను పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఏజెన్సీతోపాటు స్వయంగా ఇరిగేషన్‌శాఖ ఏర్పాటు చేసిన క్వాలిటీ కంట్రోల్ లేబరేటరీ,నాణ్యత పరికరాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.గోదావరి జలాల తరలింపుకు చర్యలు పోలవరం ఎడమ,కుడి కాల్వల కనెక్టివిటీస్కు గ్యాంట్రీస్ సంఖ్యను పెంచి 2026 జూన్ కల్లా పూర్తి చేసేలా ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తరలించేలా పోలవరం ఎడమ ప్రధాన కాల్వ పనులు వేగంగా జరుగుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు.జాతీయ రహదారుల క్రాసింగ్ దగ్గర వంతెనల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ జి సాయిప్రసాద్, ఆర్అండ్ఆర్ కమిషనరు రామ్సుందర్రెడ్డి, అడ్వైజరు వెంకటేశ్వరరావు,ఇఎన్ సి నరసింహమూర్తి,ఎస్ఇ,ఇఇలు,ఏజెన్సీ ప్రతినిధులు హాజరయ్యారు.రూ.739 కోట్లతో టెండర్లు పిలిచారు.2026 జూన్ నాటికి పూర్తి చేస్తారని మంత్రి తెలిపారు.